అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 30 ఆగస్టు 2023 పేజీలు : 04

ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఎన్నికల సామాగ్రిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాంపౌండ్‌లో వున్న ఈవిఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మంగళవారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ గాయత్రీదేవి, ఆర్డీఒ మధుసూదన్, పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు కొత్తగా 12,570 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్స్ కేటగిరిలో ఈవిఎంలను కేటాయించడం జరిగిందని, కేటాయించిన ఈవిఎంలు ఇక్కడ నిల్వ వుంచేందుకు ఖాళీ స్థలం వుందా అనేది జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ భద్రపరిచిన పాత ఈవిఎంలను హైదరాబాద్, ఘజియాబాద్‌కు తరలించడం జరుగుతుందన్నారు. ఈవిఎంలను స్కాన్ చేసి పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏవైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో ఆయా ఈవిఎం గోదాము గదుల తలుపుల సీళ్లను కలెక్టర్ తీయించారు. ఆ తరువాత లోపల భద్రపరిచిన ఈవిఎం యంత్రాలతో పాటు గదుల్లో వున్న వివిప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తూ సామాగ్రిని, భద్రత చర్యలను పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి తనిఖీ ముగింపులో సంబంధిత గోదాము గదుల తలుపులకు మరోమారు తాళం వేయించి సీళ్లు వేసే ప్రక్రియ ముగిసేవరకు వుండి చివరగా పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఈడిటి దివాకర్‌బాబు, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

" డ్రగ్స్ " రవాణా చేస్తున్న
ఇద్దరు యువకులు అరెస్ట్

- 12.890 గ్రాముల " మెథాంవేటామైన్ " డ్రగ్స్‌తో పాటు 2 సెల్‌ఫోన్లు స్వాధీనం

ఇరువురు నిందితులను అరెస్ట్ చూపుతున్న వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య సిబ్బంది

గుంతకల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా ఉద్యోగాన్వేషణలో ప్రభుత్వ చట్ట నిరోధక నిభంధనల అతిక్రమణ దిశగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు డ్రగ్స్ రావాణా చేస్తూ గుంతకల్లులో తమ విధుల్లో పట్టుబడినట్లు వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి సదరు నిందితులైన ఇరువురు యువకుల అరెస్ట్‌తో వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు ఉత్తర్వులతో డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో తమకు అందిన సమాచారం మేరకు సాయంత్రం 6గంటల సమయంలో బీరప్ప కూడలి వద్ద తనతో పాటు కుమార్‌నాయక్, సోమశేఖర్, రమేష్, నాగరాజు, అనిల్ తదితర పోలీస్ కానిస్టేబుళ్ల బృందం విధుల నిర్వహణలో అనుమానాస్పదరీతిలో ఇరువురు యువకులు తారసపడ్డారన్నారు. తాము వారి వద్ద సోదాలు నిర్వహించగా డ్రగ్స్ దొరికడంతో వారిని అరెస్ట్ చేసి పూర్తి విచారణ చేపట్టి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు ముద్దాయిలైన యువకులు తూర్పుగోదావరి జిల్లా ప్రాంతం రాజమండ్రి పట్టణంకు చెందిన ఎర్రెల్లి రాజబాబు తనయుడు 22యేళ్ల ఎర్రెల్లి దయాకర్‌బాబుతో పాటు మలికపురం మండలం అడవిపాలెం గ్రామంకు చెందిన ఆర్.వెంకటభాస్కర్‌రావు తనయుడు 21యేళ్ల రాసిబుట్టల వివేక్‌లు విధ్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషన్‌లో భాగంగా హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారు హైదరాబాద్‌లో ఓ వ్యక్తితో పరిచయం కాగా అతని ద్వారా గోవాలో ఉన్న మరో వ్యక్తితో ఉన్న డ్రగ్స్‌ను తీసుకువచ్చేందుకు పన్నాగం చేశారన్నారు. కాగా గోవా చేరుకుని ఇరువురు అక్కడి నుండి 12,890గ్రాముల " మెథాంవేటామైన్ " డ్రగ్స్‌తో రైలు ప్రయాణం ద్వారా గుంతకల్లుకు చేరుకున్నారు. దీంతో ఇక్కడి నుండి హైవే రోడ్డు మార్గంలో ఏదేని వాహనం ద్వారా హైదరాబాద్‌కు చేరవేసేందుకు యత్నించారన్నారు. తమకు అందిన సమాచారంతో విధులను నిర్వహిస్తున్న సమయంలో వారు తమకు పట్టుబడగా ఆ ఇరువురు అరెస్ట్‌తో పాటు వారి వద్ద ఉన్న " డ్రగ్స్ " తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరుస్తున్నామన్నారు.

గాయపడ్డ కానిస్టేబుల్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం

- ప్రత్యేక చోరవ చూపిన రాష్ట్ర డిజిపి, ఎస్‌పి

కానిస్టేబుల్ రణధీర్‌కు చెక్‌ను అందిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

పుట్టపర్తి,ఆగస్టు 29, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లాలో ప్రత్యేక విధులకు వెళ్ళి అక్కడ పుంగనూరులో జిరిగిన అల్లర్లలో తీవ్రంగా గాయపడి శాశ్వితంగా కన్ను కోల్పోయిన రణధీర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి, మరియు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిల ప్రత్యేక చొరవతో వెంటనే ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్‌కు అండగా ఆయన చికిత్స నిమిత్తం రూ.10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ఆర్థిక సాయం నిధులు జిల్లా కలెక్టర్‌కు మంజూరు చేయగా, వెంటనే కలెక్టర్ బాధితుడిపేరుపై జారీ చేసిన చెక్కును అనంతపురంలోని డిఐజి కార్యాలయం నందు అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి చేతుల మీదుగా కానిస్టేబుల్ రణధీర్‌కు అందజేశారు. దీంతో పాటు జిల్లా పోలీస్ సిబ్బంది కూడా తమ వంతుగా ఒక లక్షల ఐదు వేల రూపాయలను సేకరించి జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రణధీర్ మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందజేసిన ఈ సహాయం మరువలేనిదని, తనకు సాయం అందించడానికి ఎంతగానో కృషి చేసిన జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవ రెడ్డి, డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, మరియు తనకు సాయం అందించిన పోలీసు అధికారులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, ఆర్ఎస్ఐ ప్రదీప్ సింగ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే దరఖాస్తులపై పారదర్శక విచారణ చేపట్టండి

-విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని ఆరు శాసన సభ నియోజకవర్గాల పరిధిలో చేపట్టిన ఓటరు సర్వలో వచ్చిన దరఖాస్తులపై అత్యంత పారదర్శకంగా విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌తో కలసి ఈఆర్ఓలు, ఎఆర్ఓలతో మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత యేడాది జనవరి 6,2022 నుండి ఆగస్టు 30, 2023 వరకు తొలగించిన దరఖాస్తులకు సంబంధించి నిశితంగా పరిశీలించి మృత్యు, శాశ్వత వలసలు వెళ్ళిన వారి బంధువల నుండి తగిన ధృవపత్రాలను స్వీకరించాలన్నారు. తొలగింపు కోసం చట్టబద్ధంగా దరఖాస్తులు తీసుకొని నోటీస్ ఇవ్వాలని, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించే సమయానికి ఓటర్లు జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి రాఘవేంద్ర, మడకశిర చిన్నయ్య, ధర్మవరం తిప్పేనాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు తదిరతులు పాల్గొన్నారు.

అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా పారిశ్రామిక వేత్తలకు రుణాలు మంజూరు చేయాలని, ఇదివరకే పరిశ్రమలకు ఏర్పాటు చేసిన ప్లాట్లలో పరిశ్రమలు స్థాపనకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 18 సంవత్సరాల వయస్సు నిండి చేతి వృత్తులు నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని, దీనికి ఆయా శాఖల అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించి పథకం ఆవశ్యకతపై అవగాహనకల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి అనుమతులు నిర్ణీత గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషాను ఆదేశించారు. జిల్లాలోని 15 చిన్నతరహా, మధ్యతరహా, సూక్ష్మపరిశ్రమల సంబంధించి వడ్డీ సబ్సిడీ మంజూరు చర్యలు, చిలమత్తూరు వద్ద స్థాపించే చెర్రీస్ ఇన్ఫ్రా ప్రైవేట లిమిటెడ్‌పరిశ్రమ యజమాన్యానినికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం కొరకు 1.26 ఎకరాల ప్రభుత్వ భూమి మంజూరు చర్యలు, జిల్లాలో ఎంఎస్ఎంఇ ఎస్‌లను సర్వే చేయుట తదితరు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రమణకుమార్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.ఎం.బాషా, ఎపిఐసిసి జోనల్ మేనేజర్ సోనీ, ఎపిఎస్ ఎఫ్‌సి అధికారి వెంకట్ మహేష్, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, ఐపిఓలు నాగార్జున, రామాంజినేయ రెడ్డి, పలువురు మమున్సిపల్ కమీషనర్లు, డిక్కీ సభ్యులు సత్యచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై సమదృష్టి

చేనేతలకు మగ్గం పరికరాలు అందిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి, యాడికి, ఆగస్టు 29, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, వారికి అవసరమైన అభివృద్ధి పనులపై సమదృష్టి సారిస్తున్నట్లు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో శరవేగంగా సాగుతున్న ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం నూతన భవనాల నిర్మాణ పనులను, రాయలచెరువులో రూ. 1.95 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ రెండు ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తయితే వేలాది మంది ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి వాటిని ప్రజలకు చేరువ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాడిపత్రిలో రూ. 18 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణం 60 శాతం పూర్తయిందని, ఇప్పటి వరకు రూ.10 కోట్లు నిధులు వెచ్చించామని, అక్టోబరు చివరి నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం కాగా, నవంబరు చివరి నాటికి పూర్తయ్యేలా పనులు వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాడికిలోని వైకాపా కార్యాలయం వద్ద పది మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చేనేత కార్మికులకు 95 శాతం రాయితీతో మంజూరైన తక్కువ స్థలాన్ని ఆక్రమించే ఫ్రేమ్ మగ్గాలను అందజేశారు. తిరుణాంపల్లికి తులశమ్మకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 1.20 లక్షల చెక్‌ను అందించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ఇవే నిదర్శనాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో చేనేత జౌళిశాఖ ఏడీ బసవరాజు, డీవో శ్రీనివాసులు, వైకాపా నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, శివకేశవరెడ్డి, రషీద్, సజ్జలదిన్నెరాజు, దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, వంగనూరు సూరి తదితరులు పాల్గొన్నారు.

రాయలచెరువులో పీహెచ్‌సీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిలో ఆసుపత్రి భవన నిర్మాణాల పురోగతిని విచారిస్తున్న ఎమ్మెల్యే

మౌనం వీడండి సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 29 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మంగళవారం జెసిఎస్ సైన్యం యార్డుపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నాలుగేళ్లపాలనలో గత 30 ఏళ్లలోజరగని అభివృద్ధి నేడు రాష్ట్రంలో, అనంతపురం నగరంలో జరుగుతోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న వాటి అవరోధాలు కల్పిస్తారన్న భావనతో రెచ్చగొట్టేలా వ్యవహరించినా మౌనంగా భరించామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలన్నీ దాదాపు పూర్తి అయిన ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు మౌనాన్ని వీడి ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొడుతూ ప్రజల్లోకి గణాంకాతో సహా వాస్తవాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కోవిడ్ వంటి విపత్తు ఎదురై ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల ముంగిటకే అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనతను సాధించారన్నారు. అంతేకాకుండా చంద్రబాబు హయాంలో చేసిన అప్పులను కూడా కలిపి చూపిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అప్పులు పెరిగాయి. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. జిడిపి వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. చంద్రబాబు పాలనలో విద్య, వైద్య రంగాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ వైద్యాన్ని ప్రోత్సాహించారన్నారు. నేడు ముఖ్యమంత్రి నాడునేడు కార్యక్రమం ద్వారా విద్య, వైద్య రంగాలలో చేస్తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్త అనంతపురం నగరంలో ప్రతి డివిజన్‌తోపాటు నగర పరిధిలోని పలు పంచాయితీలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నగర అధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతకుట మధు, లక్ష్మన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా మరియు తెలుగు భాషా దినోత్సవాలను నిర్వహించారు. మంగళవారం భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్, తెలుగు వాడుక బాషా పితామహుడిగా పేరుగాంచిన గిడుగు రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తోపాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, డిఆర్ఓ కొండయ్య, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా క్రీడా సాధికార సంస్థ ఉదయభాస్కర్, పర్యాటక శాఖ ఇన్‌చార్జ్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల అధికారి వేలాయుధం, డిఇఓ మీనాక్షి, పంచాయతీ రాజ్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ వారి జీవిత విశేషాలు, క్రీడా భివృద్ధికి ధ్యాన్‌చంద్, తెలుగుభాషా అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలను కొనియాడారు.

గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

02ATP27_02ATP27.qxd 29-08-2023 PM 10:37 Page 1

ఘనంగా తెలుగుభాషా దినోత్సం

తెలుగు భాషాదినోత్సవంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

బ్రహ్మసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త, మండలంలోని బ్రహ్మసముద్రం హైస్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రదానోపాధ్యాయుడు హనుమంతరెడ్డి అధ్వర్యంలో తెలుగు కవుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించిన అనంతరం మండల కేంద్రంలో కవుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం విధ్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతపై తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్, గోపాల్‌నాయక్, సాయిగీత అవగాహన కల్పించారు తెలుభాషకవుల గురించి విధ్యార్థులకు వివరించారు.కావులు వారి జీవనశైలిని విధ్యార్థులకు వివరిం చిరు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిప్పేస్వామి, హనుమన్న, వెంకట్ నారాయణ, విజయలక్ష్మీ, అనిత,సుబ్బరత్న,షేక్‌షావలి, శ్రీనివాసులు, తిమ్మప్ప,స్వర్ణలత తదితరులు తెలుగుభాష వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన వ్యక్తిత్వం చిత్రలేఖనపోటీలు నిర్వహించి వారికి భహుమతుల ప్రదానం చేశారు.

బిటిపి కాలువ భూనిర్వాసితుల సమస్యలపై సమావేశం

రైతులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మముద్రం ఆగస్టు 29 ప్రభాత వార్త, : మండలంలోని బీటీపి కాలువకు భూములు కోల్పోయిన రైతుల అకౌంట్‌లలో పరిహారంఅందించిన మిగిలిన రైతులకు రైతులకు పరిహారం అందని రైతులతో సమావేశం నిర్వహించి వారి 1బిని పరిశీలించి వారికి పరిహారం ఎందుకు అందేదన్న దానిపై విఛారణ నిమిత్తం మంగళవారం అనంతపురంనుండి అధికారుల బృందం రైతుల సమస్యలు తెలుసుకొని వారిసమస్యలు పోలాలపై ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి వారిసమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

జగన్‌ను కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలాజీ

జగన్‌తో కరచాలనం చేస్తున్న బాలాజీ

శెట్టూరు, ఆగస్టు 29 ప్రభాత వార్త : రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రత్యేక చొరవతో చిత్తూరు జిల్లా నగరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సోషల్ మీడియా కోఆర్డినేటర్, శెట్టూరు మండలం అనుంపల్లి గ్రామానికి చెంది బాలాజీ వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియాలో చురుకుగా పని చేస్తున్న వారు కలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మహారాష్ట్ర వాసులకు ఉపాధ్యాయుడు బద్యేనాయక్ చేయూత

సాయం అందజేస్తున్న ఉపాధ్యాయుడు బద్యేనాయక్

శెట్టూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని మాకొడికి జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు మహారాష్ట్ర నాందేడ్ నుండి కళ్యాణదుర్గం ప్రాంతంలో ఓ దళారి మాటలు విని పనికోసం 8 మంది వలస వచ్చి మోసపోయిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఆనోటా.. ఈ నోటా.. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బద్యేనాయక్‌కు తెలిసింది. విషయం తెలుసుకున్న ఆయన మహారాష్ట్ర వాసుల దగ్గరకు వెళ్లి వివరాలు సేకరించారు. దళారిచేతుల్లో మోసపోయి దాదాపు 8 మంది కళ్యాణదుర్గం ఇరుక్కుపోయిన వారు 2 రోజుల నుంచి దళారికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తోందని వారు వివరించారు. తినడానికి తిండి లేక, నాందేడ్ తిరిగి వెళ్లడానికి ఛార్జిలకు డబ్బులు లేక అందరిని అడుగుతున్నామని తెలిపారు. విషయం పూర్తిగా విని పక్కనే ఫ్రూట్ సలాడ్ బండి అతని దగ్గర తీసుకెళ్లగా తనది కూడా నాందేడ్ ప్రాంతమని తెలిసి వాళ్లతో మాట్లాడితే నిజంగానే వీళ్లు మోసపోయారని చెప్పిన వెంటనే వారికి రూ.4వేలు అందజేశారు. నాందేడ్ వెళ్లడానికి చార్జిలకు ఏర్పాటు చేసి భోజనం పెటి ంచారు. దీంతో ప్రాంతాలతో సంబంధం లేకుండా బద్యేనాయక్ చేస్తున్న సాయం ఎందరికో ఆదర్శం, వీరి మానవత్వానికి వెల కట్టలేనిది. ఆయనకు మహారాష్ట్ర వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

-ప్రతి విద్యార్థి ఓ క్రీడాకారునిగా ఎదగాలి

కొండూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లేపాక్షి ఓరియంటల్ ఉన్నత పాఠశాల, లేపాక్షి ఎంజెపి గురుకుల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ కార్య క్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు అధ్యక్షతన జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిన క్రీడాకారుడు, ఈనాటి క్రీడా దినోత్సవానికి ఆద్యుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి అయిన తెలుగుభాష దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలను ఊరేగించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు అధ్యక్షతన సభను నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథులుగా లేపాక్షి జెడ్‌పిటిసి శ్రీనివాసులరెడ్డి, ఎంఇఒ-2 కుళ్లాయప్ప, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు నారపరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విశ్వనాథ్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్‌ను, తెలుగు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. అదేవిధంగా లేపాక్షి ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి ఆధ్వర్యంలో జరిగిన క్రీడా దినోత్సవంలో విద్యార్థులచేత పలు క్రీడలను ఆడించారు. అనంతరం లేపాక్షిలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం

చిత్రపటాలకు పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలకేంద్రంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారన్న ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవం, క్రీడా దినోత్సవం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గిడుగు రామమూర్తి గురించి, హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. వీరిపై విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిప్పేస్వామి, నాగభూషణ, ఉపాధ్యాయులు సంధ్య, శైలజా తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన మందులు అమ్ముతున్న గురుశ్రీ ఆగ్రో ఎంటర్‌ప్రైజస్


రైతు కిష్టప్ప, ఆగ్రో ఎంటర్‌ప్రైజస్ ఇచ్చిన బిల్లు

బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గడువు ముగిసిన మందులను అమ్ముతున్నారని జీడిపల్లి గ్రామానికి చెందిన రైతు మోపిడి కిష్టప్ప మంగళవారం మిరప పంటకు మందుల దుకాణానికి వెళ్లగా ఆ మందుల దుకాణంలో జంపో 40 గ్రాములు నాలుగు పాకెట్లకుగాను 3వేలు, చిత్తు కాగితంపై బిల్లు వేసి రైతుకు కట్టబెట్టారు. ఆ రైతు మరల మరియొక దుకాణానికి వెళ్లగా ఆ దుకాణాదారుడు ఈ గడువు ముగిసిన మందులను అమ్మినారని తెలియజేయగా, ఆ వెంటనే ఆగ్రో ఎంటర్ ప్రైజస్ దుకాణా దారుడు రైతును ప్రాధేయ పడ్డారు. ఇంకెప్పటికీ ఈ విధంగా చేయనని ఆ రైతు కిష్టప్ప 3 ఎకరాల మిరప పంటకు 2లక్షలు ఖర్చు చేశారని, ఈ దుకాణాదారుడు ఈ విధంగా రైతులను మోసం చేస్తుంటే ఇతనిపై చర్యలు తీసుకోవాలని మండల అధికారులకి తెలియజేస్తాననిఅంటే ఏంచేసుకుంటావో చేసుకోఅని రైతును బెదించించారు. ఈ మందుల దుకాణం ఉన్నతాధికారులు కలగ చేసుకుని రైతులకు నష్టం కలగకుండా చేయాలని తోటి రైతులు సైతం వేడుకుంటున్నారు.

పంట కోతప్రయోగాల శిక్షణ తరగతులు

బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఓబులేసు ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాల శిక్షణ తరగతులకు గ్రామ వ్యవసాయ అధికారులు, విఆర్‌ఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఓ బులేసు మాట్లాడుతూ.. పంట పొలాల్లోకి వెళ్లి ఆ సర్వే నెంబర్ ద్వారా పంట కోత ప్రయోగాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ మమత మాట్లాడుతూ.. రైతులు వేసిన పంటలను జాగ్రత్తగా నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతుల నుంచి వచ్చే సమస్యలను కూడా గ్రామ వ్యవసాయ అధికారులు తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వ్య సాగర్, గ్రామ వ్యవసాయ అధికారులు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎలుగుబంటి దాడిలో రైతుకి తీవ్ర గాయాలు

ఎలుగుబంటి దాడిలో గాయపడిన రైతు యల్లప్ప

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని కుర్లపల్లి గ్రామ శివారులో రైతు యల్లప్పపై ఎలుగుబంటి దాడి చేసింది. పొలం పనులకు వెళ్తున్న రైతు యల్లప్పపై ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపరుస్తుండగా గ్రామస్తులు కేకలు వేయగా అడవిలోకి పరుగులు తీసింది. రైతు యల్లన్న పొట్టభాగంలో తీవ్ర గాయాలు కావడంతో 108లో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదంటు గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఎలుగుబంట్ల దాడుల నుంచి రైతులను, ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

వృద్ధుడికి చికిత్స అందిస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రామాదంలో కుర్లపల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే వృద్ధిడికి స్వల్ప గాయాలయ్యాయి. విషయాన్ని గమనించిన ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, మారెప్ప, ప్రసాద్ వృద్ధుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

నేడు ఆర్ అండ్‌బి రోడ్డు పరిధిలో సర్వే

అక్రమ కట్టడాల దృశ్యం

కంబదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: స్పందన కార్యక్రమంలో స్థానికులు విన్నవించుకున్న అర్జీ మేరకు కంబదూరు మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఉన్న రోడ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ అదేశాల ప్రకారం సర్వే నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను పరిశీలిస్తున్నట్లు మండల సర్వేయర్ మణికాంత్ మీడియాకు తెలిపారు.ఆర్ అండ్ బి నియమ నిబంధనలను అతిక్రమించి కోంత మంది అక్రమ కట్టడాలు నిర్మించడంతో రవాణ సమస్య ఏర్పడుతుందనీ పలువురు ప్రజలు వాపోతున్నారు.రోడ్డుకు ఇరువైపులా విస్తరణ పనులు చేపట్ట డ్రైనేజీ కాలవలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

కంబదూరులో పోలీసుల కవాతు

పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం కంబదూరులో పోలీసులు కవాతు నిర్వహించారు. డిఎస్పీ శ్రీనివాసులు స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక దళాలతో పురవీధుల గండా ఫ్లాగ్ మార్చన్ చేపట్టారు. కవాతులో రూరల్ సిఐ శ్రీనివాసులు,కళ్యాణదుర్గం పట్టణ తేజోమూర్తి,స్థానికి ఎస్ఐ రాజేష్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.శాంతిభద్రతల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.పోలీసుల అనుమతి లేనిదే వినియక చవితి ఉత్సవాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని పోలీసులకు సూచించారు.

రెడ్డి జెఎసి అధ్యక్షునికి సన్మానం

రెడ్డి జెఎసి అధ్యక్షున్ని సన్మానిస్తున్న వేణురెడ్డి

హిందూపురం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : రెడ్డి జెఎసి సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా మరోసారి ఎన్నికైన వెంకటేష్‌రెడ్డిని మంగళవారం వైసిపి నాయకులు వేణురెడ్డి, తదితరులు కార్యాల యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి కులస్తుల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఐజిని కలిసిన మధుమతిరెడ్డి

హిందూపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త : అనంతపురం రేంజ్ డిఐజిని మంగళవారం వైకాపా నాయకురాలు మధుమతిరెడ్డి, జోత్స్నాలు మర్యాదపూర్వకంగా కలిశారు. దివంగత నేత చౌలూరు రామకృష్ణారెడ్డి హత్య కేసు విషయంపై డిఐజిని కలిసి పలు విషయాలు డిఐజి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

శంకర్‌నారాయణను కలిసిన నాయకులు

హిందూపురం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : వైసిపి జిల్లా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణను హిందూపురం వైకాపా నాయకులు మంగళవారం పెనుకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షునిగా మరోసారి శంకర్‌నారాయణ ఎంపిక కావడం పట్ల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైఎస్ఆర్ జిల్లా కమిటీలో హిందూపురం నియోజకవర్గం నుండి పలువురు నాయకులకు చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మారుతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో ఇసుక దోపిడి

హిందూపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త

వైసిపి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక దోపిడి మితిమీరి పోయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ఎన్‌టిఆర్ కూడలి వద్ద రోడ్డుపై బైటాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అక్రమ ఇసుక ద్వారా వైసిపి నాయకులు కోట్లు దండుకుంటున్నారని సామాన్యులకు మాత్రం ఇసుక అందుబాటులోకి తీసుకరావడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మే నెలలో ఇసుక కాంట్రాక్ట్ పర్మిషన్ ముగిసిన ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలింపును అరికట్టండి

వినతిని అందిస్తున్న టీడీపీ నాయకులు

కంబదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: మండలంలోని చెన్నంపల్లి, కర్తనపర్తి, నూతిమడుగు గ్రామాలలో ఉన్న పెన్నా నది పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కొంత మంది వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోని ప్రకృతి సంపద అయిన ఇసుకను నిలుపుదల చేసి పరిరక్షించాలంటూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో స్థానికి టీడీపీ నాయకులు మంగళవారం కంబదూరు మండల ఎస్ఐ రాజేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

నేటి నుండి రెండురోజుల పాటు డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్

సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

బుక్కపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త : ప్రజల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలు అయిన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని ఆన్‌లైన్ విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం అడుగు వేయడాన్ని నిరశిస్తూ డాక్యు మెంట్ రైటర్లు బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు పెన్‌డౌన్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం బుక్కపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెన్‌డౌన్‌లో భాగంగా ఈ రెండు రోజులు ఎలాంటి డాక్యుమెంట్లు తయారు చేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పకే పైలెట్ ప్రాజెక్టు పేరుతో కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తెస్తోందని, అతిత్వరలో జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సేల్ డీడ్స్ వంటివి జరిగితే ఏవైనా లోపాలు చోటు చేసుకుంటే ఆస్తులు కలిగిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఈ విధానం ద్వారా అమ్మకం దారులను కొనుగోలు దారులు మోసం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కొత్త ప్రక్రియ అమల్లోకి తెచ్చి తమ పొట్ట కొట్టవద్దని డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ శాఖ ఐజికి విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

సంఘటనా స్థలంలో గాయపడ్డ నాగార్జున

కొత్తచెరువు, ఆగస్టు 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైలేపల్లి గ్రామం వద్ద ద్విచక్రవాహనం, 407 వాహనం పరస్పరం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు అందించినమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నేకొత్తపల్లి మండలం, ఒంటి కొండ గ్రామానికి చెందిన కోలు సుబ్బి కుమారుడు కోలు నాగార్జున కొత్తచెరువు వైపు నుండి స్వగ్రామమైన ఒంటి కొండకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా ఎదురుగా ధర్మవరం నుండి కొత్తచెరువు వైపుకు వస్తున్న 407 వాహనం మైలేపల్లి వద్ద పరస్పరం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్రవాహనదారుడికి కాలు విరిగి రక్తగాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు బంధువులు తెలియజేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

యల్లనూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన పాలెం కిషోర్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి దాడులు జరిపి మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి అతని వద్ద నుండి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేత్ర దానం చేద్దాం -అంధుల జీవితాల్లో వెలుగు నింపుదాం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 29, ప్రభాతవార్త

డిపిఆర్‌ఓ డా.అనూరాధ

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని తమ వంతుగా నేత్రదానం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని శ్రీసత్యసాయి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా.అనూరాధ పిలుపునిచ్చారు. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తేది వరకు 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి ఆదేశానుసారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 12 బిలియన్ల ప్రజలు కంటిచూపు లేక అంధకారంలో జీవనం వెల్లదీస్తున్నారన్నారు. అలాంటి అంధుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నేత్రదానంచేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 1.2 లక్షల మంది అంధత్వ వ్యాధులతో బాధపడుతున్నారని, వారికి శస్త్ర చికిత్సలు అందించే నిమిత్తం సుమారు 75 వేల నేత్రాలు అవసరమౌతాయన్నారు. ఏ వాయస్సు వారైనా నేత్రదానం చేయవచ్చని, సాధారణ మరణాలు, రోడ్డు ప్రమాద, గుండెపోటు, రక్తపోటు, షుగర్ తదితర హఠన్మరణాలు సంభవించిన 6 గంటలలోపు ఐ బాల్ తీసుకోవాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియకు 20 నిమిషాల సమయం పడుతుందన్నారు. ఒక మనిషి చనిపోయిన తరువాత కూడా ఇద్దరు వ్యక్తులకు చూపుకల్పించి చూడగలుగుతాడని తెలియజేశారు. ఇందుకు దగ్గరలోని పిహెచ్‌సి, సిహెచ్‌సిని, డిహెచ్‌సి, మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులను సంప్రదిస్తే ప్రతిజ్ఞపత్రాలు లభిస్తాయని అందులో తమ వివరాలను నింపి అందజేయల్సి ఉంటుందన్నారు. కావున ప్రజలు సహకరించి ఈ నేత్రదాన కార్యక్రమంలో స్వచ్ఛంధంగా పాలు పంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి అనిల్‌కుమార్, బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నందమూరి హరికృష్ణకు ఘన నివాళి

నందమూర్తి హరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త : పట్టణంలోటిడిపి నాయకులు నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు రల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, నందమూరి హరికృష్ణ పార్టీ ఆవిర్భావం రథసారథిగా పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారని, ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు, జయప్రకాష్, బేకరీ నాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాషను సంరక్షించుకోవడం అందరి బాధ్యత

తెలుగుభాష సదస్సు దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త

కమ్మనైన అమ్మలాంటి తెలుగుభాషను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సాహితి స్రవంతి జిల్లా కన్వీనర్ ఎ.హరి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని స్థానిక సాయి గురుపాద ప్రాథమిక పాఠశాలలో సాహితీ స్రవంతి పుట్టపర్తి కన్వీనర్ రమేష్ అధ్యక్షతన గిడుగురామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా 'తెలుగు భాష రక్షణ మన బాధ్యత' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు మాట్లేడేటప్పుడు ఆంగ్ల పదాలు ఎక్కువగా చేర్చి మాట్లాడుతున్నారన్నారు. అందుకు కారణంగా నేటి విద్యావిధానమేనని, బ్రతుకు కోసం ఏ భాష అయినా మాట్లాడవచ్చని, కానీ మాతృభాష మరచి పోయే అంతగా ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలచార్యులు, పాఠశాల కరస్పాండెంట్ సుందర్, సరళ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు కుర్చీలు వితరణ

కుర్చీలను అందిస్తున్న ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని శివాలయం వీధిలో ప్రాథమిక ఆరోగ్య

03ATP29_03ATP29.qxd 29-08-2023 PM 10:56 Page 1

50 డివిజన్లలో టిడిపి జెండా ఎగురవేద్దాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - ఒకటి నుంచి ప్రజల్లోకి టీడీపీ శ్రేణులు

- 41 రోజులపాటు భవిష్యత్తుకు గ్యారెంటీ.. ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం

అనంతపురం అర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

నగర పరిధిలోని 50 డివిజన్లు, 4 పంచాయితీల్లో తెలుగుదేశం జెండా ఎగరేద్దాం అని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో భవి ష్యత్తుకు గ్యారెంటీ, ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించి క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ ఇన్‌చార్జ్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. సెప్టెంబరు ఒకటి నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ పేరుతో 41 రోజుల పాటు ఇంటింటికీ తిరుగుతూ పార్టీ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000 చొప్పున, ఆడ బిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన త్రిపు స్త్రీకి నెలకు రూ.1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, బిసిలకు రక్షణ చట ం తెచ్చి వారికి అన్ని విధా లా అండ, ఇంటింటికి సురక్షిత మంచినీరు, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పూర్ టూ రిచ్ పేరుతో పేదలను సంపన్నులను చేయడం, ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం, భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని, కష్టపడే వారికే పదవ ులు లభిస్తా యని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు : పార్టీ నాయకులను కార్యకర్తలను అందరినీ సమన్వ యం చేసుకుంటూ ముందుకు వెళతామని, పార్టీలో కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రస్తుం పార్టీ కార్యక్రమంలో పాల్గొనకుం డా, కేవలం ఎన్నికల సమ యం లోనే పని చేస్తామంటే కుదరదని, పార్టీ నాయకులు కార్యకర్తలు చురుకుగా పని చేయాలన్నారు. పార్టీలో చేరే కొత్త వాళ్లను కూడా సమన్వయం చేసుకుంటే పోవాలని, ఎవరి గుర్తింపు వారికుటుందన్నారు. ఈ కార్యక్రమంలో మా జీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, దేవళ్ల మురళీ, నగర అధ్యక్షులు మా రుతికుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నారాయణ స్వామి యా దవ్, గోపాల్ గౌడ్, కూచి హరి, నటేష్ చౌదరి, వన్నూరప్ప, ముక్తి యార్, గుర్రం నాగభూషణం, మార్కెట్ మహేష్, అజీజ్, జెయం బాషా, రాజా రా వు, పూల బాషా, వంక దారు వెం కటకృష్ణ, తెలుగుజ్జమిళలు, విజయ శ్రీరెడ్డి, స్వప్న, సంగా తేజశ్విని, సరల, జానకీ, రమాదేవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కార్మికుల సమస్యలు పట్టావా

తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనా

బుక్కరాయసముద్రం ఆగష్టు 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రజల దాహార్తి తీరుస్తున్న శ్రీ సత్యసాయి వాటర్ సప్లైయి కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టలేదని యూని నాయకులు ఆరోపిస్తున్నరు. అనంతపురం జిల్లాలో 270 గ్రామాలు, నీలకంఠపురం శ్రీరామరెడ్డి మంచినీటి పథకం కింద 700 గ్రామాలకు మంచినీరు సరఫరా అవు తున్నది. ఈ పథకాల్లో వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. గతంలో ఎల్‌అండ్‌టి సంస్థ ఏజెన్సీ ద్వారా నిర్వహించేవారు ఇటీవల ఏజెన్సీ తాలుక బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల నిర్వహణ భాద్యతలను ప్రభుత్వం తప్పుకున్నది. సంబందిత ఆర్‌డబ్ల్యూఎస్ ప్రభుత్వ అదికారులచే నిర్వహించడం జరుగునున్నది. అందులో పనిచేస్తున్న కార్మికులకు గత 5 నెలలనుండి వేతనాలు లేక ఇబ్బందులు పడుచు న్నారు. కార్మికులు సమ్మెబాట పట్టి ఇప్పటికి 5వ రోజుకు చేరుకున్నా ఇంతవ రకు ఏ అదికారికి మా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు రావలసిన బకాయి వేతనాలతోపాటు ఫిఫ్, ఇఎస్ఐ వెంటనే చెల్లించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు రాఘవేం ద్రచారి, ఉపేంద్ర, గోవింద్, విశ్వరూప ,దేవదాస్, నల్లప్ప, పెద్దన్న, భాస్కర్ తదితిరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న కార్మికులు

పంచాయితీలో దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు

రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో దోమల వ్యాప్తి చెందకుండా డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటీ పైన స్ప్రే కార్యక్రమం నిర్వహించి గ్రామంలోని వీధులు మొత్తం పాగింగ్ చేయించి దోమల నివారణకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయితీ కార్యదర్శి నరసిం హరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలో దోమల నివారణ కోసం డ్రైనేజీ కాలువలు శుభ్రంను ఎప్పటికి అప్పుడు చేయించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు మంగళవారం పంచాయితీలో దోమల వ్యాప్తి పెరగకుండా డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి వాటీ పైన స్ప్రే నిర్వహించి గ్రామంలోని వీధులు మొత్తం పాగింగ్ చేయించి గ్రామ ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సరస్వతి, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంపేట గ్రామంలో పాగింగ్ చేయిస్తున్న దృశ్యం

ఇక నుంచి అయినా పద్ధతి మార్చుకోండి

- ఎన్నిసార్లు చెప్పినా మార్పు రావడం లేదు - వార్డన్‌లపై జెడి ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో జిల్లాలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్లు, సహాయ సాంఘీక సంక్షేమ శాఖ అధికారులతో జేడి ఎస్.మధుసూధన్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడి మాట్లాడుతూ.. మెనూ కచ్చితంగా పాటించాలని, సమయపాలన పాటించాలని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొందరు వార్డెన్‌లో ఏ మాత్రం మార్పు రావడం లేదని జెడి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తనిఖీలకు వచ్చినప్పుడు పలు చోట్ల పాటించడం లేదని గుర్తించడం జరిగిందని, ఇకనుం చైనా అలాంటి వార్డెన్లు తమ పద్ధతిని మార్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సహాయ సాంఘీక సంక్షేమ అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఇంకా చాలా మంది విద్యార్థులకు కనీసం చదవడం, రాయడం కూడా రాదని ఆవేదన చెందుతూ అటు వంటి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సాం ఘీక సంక్షేమ శాఖ అధికారులు దామోదర్‌రెడ్డి, రాధిక, రామ్మోహన్, పకీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడి మధుసూధన్‌రావు

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ ర్యాలీ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం నగరంలోని శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు 104వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్ రాజు ప్రారంభిస్తూ దేశభాషలందు తెలుగు భాషా దినోత్సవ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్ రాజు ప్రారంభిస్తూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను మనమందరం పరిరక్షించుకుని తెలుగు భాషను అభివృద్ధి చేసుకోవాలని, జై తెలుగు తల్లి అంటూ నినదిస్తూ ర్యాలీని ప్రారంభించారు. జై తెలుగు తల్లి.. జైజై తెలుగు తల్లి అనే నినాదాలతో ఈ ర్యాలీ సప్త గిరి సర్కిల్ కూడలి మీదుగా టవర్ క్లాక్ వరకు వెళ్లి అటు నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు వచ్చి తెలుగు తల్లికి పూల మాల సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు తల్లి విగ్రహం వద్ద తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రేపు ఎల్లుండి డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్

అనంతపురం అర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రజల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలు అయిన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం అడుగులు వేయడంపై డాక్యుమెంట్ రైటర్లు ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా బుధ, గురువారాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్ చేస్తున్నట్లు డాక్యుమెంట్ రైటర్లు తెలిపారు. మంగళవారం బుక్కపట్నం సబ్ రిజిస్ట్రాం కార్యాలయం సంబంధించిన డాక్యుమెంట్‌రైటర్లు, శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడు తూ.. పెన్‌డౌన్‌లో భాగంగా ఈ రెండు రోజులు ఎలాంటి డాక్యుమెంట్లు త యారు చేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే పైలెట్‌ప్రాజెక్టు పేరుతో కొన్ని సబ్‌రిజిస్టర్ కార్యాల యంలో ఈ విధానాన్ని అమల ులోకి తెస్తోందన్నారు. కొత్త ప్రక్రియను అమల్లోకి తెచ్చి తమ పొట్టకొట్టవద్దని డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రార్ శాఖ ఐజికి విజ్ఞప్తి చేశారు. ఈ పెన్‌డౌన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

నిరసన తెలియేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

ఘనంగా తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవం

నార్పల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గిడుగు వెంకటరామమూర్తి తెలుగుభాషకు చేసిన సేవ అనిర్వ చనీయమని సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని తెలుగుభాషా దినో త్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలుగుభాషను విమర్శించడం మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవడం వంటిదన్నారు. తెలుగు భాష కోసం, తెలుగుభాష వికాసం కోసం పరితపించిన వారి ఆవేదనను నేటి యు వతకు అర్థమయ్యేలా తెలియచేశారు. విద్యార్థులకు క్రీడలు మానసిక, శారీ రక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు జి.సి నాగప్ప చెప్పిన పద్యాలు, పాడిన పాటలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడా దినోత్సవం సం దర్భంగా విద్యార్థులకు వాలీబాల్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యా కమిటీ చైర్మన్ శ్రీధర్, వైస్‌చైర్మన్ కౌసర్, కో ఆప్షన్ మెంబర్ షెక్షావలి, ఉపాధ్యాయులు కల్పన, చెన్నకేశవులు, వ్యాయాయ ఉపాధ్యాయులు బి.ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఉపాధ్యాయులు

సమగ్ర శిక్షణలో 85 ఖాళీ పోస్టులు

- భర్తీ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసిన ఎస్పీడి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్షలో ప్రస్తుతం 85 ఖాళీ పోస్టులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇదివరకు జరి గిన ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియలో 64 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఇది వరకు కెజిబివిలో పని చేస్తూ ఇతర పోస్టులకు ఎంపికైన వారి స్థానాలను కూడా అధికారులు గుర్తిస్తున్నారు. ప్రస్తుతం ఖాళీ పోస్టు లను కూడా భర్తీ చేయడానికి సమగ్ర శిక్ష ఎస్ పిడి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని సోమవారం సాయంత్రం ఎస్‌పిడి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియకు ఏర్పాటు చేసిన టీం మంగళవారం సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఏ రోస్టర్‌లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని కెజిబివిల వారిగా ఆరాతీయడం జరిగింది. అలాగే అందుకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియకు త్వరలోనే ఆదేశాలు వస్తాయని, ఆ విధంగా ప్రక్రియను కొనసాగిస్తామని డీఈఓ, ఏపిసీ నాగరాజు తెలిపారు.

ఖాళీలను గుర్తిస్తున్న అధికారులు

ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శికి నోటీసు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

సిపిఎస్ అంతానికై సెప్టెంబర్ 1న తలపెట్టిన ఛలో విజయ వాడ కార్యక్రమానికి తరలి వెళ్లకుండా నిలువరించాలన్న ఉద్దేశ్యంతో ముందస్తు చర్యల్లో భాగంగా రాప్తాడు ఉన్నత పాఠవాల ప్రధానోపాధ్యాయులు ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు పాఠశాలలో విధులు నిర్వహిస్తుండగానే నోటీసులు అందిస్తున్న పోలీసు అధికారులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి హెచ్చరికల ద్వారా ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూడడం విచారకరమని వేలాది మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉద్యమిస్తున్నట ్ఱవంటి సిపిఎస్ రద్దును వెంటనే ప్రకటించి ఓపిఎస్ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నోటీసులు అందజేస్తున్న దృశ్యం

ఓటర్ జాబితాలో తొలగింపు ప్రక్రియపై ఆర్డీఓ రవీంద్ర సమగ్ర విచారణ

పామిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త

ఓటర్ జాబితా పరిశీలన, ఓటరు తొలగింపుపై గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర సమగ్ర విచారణ చేపట్టారు. మండల పరదిలోని గజరాంపల్లి, ఎదురూరు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల సూపర్వైజర్లు, బిఎల్ఓలతో కలిసి గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఒకే వ్యక్తి పేరు రెండుసార్లు నమోదై ఉన్నట్లైతే ఒకచోట తొలగించటం, ఎవరైనా మరణించి ఉన్నట్లైతే వారి మరణ ధృవీకరణ పత్రాన్ని తీసుకోవటం లేనిపక్షంలో పంచనామాలో కుటుంబ సభ్యుల సంతకం చేయించుకుని జాబితా నుండి మరణించిన వ్యక్తి పేరును తొలగించటం జరుగుతుందన్నారు. ఫాం-6, ఫాం-7 చేర్పులు, మార్పులు, తొలగింపుపై సమగ్ర విచారణ చేయటాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. బిఎల్ఓలు, ఎన్నికల సూపర్‌వైజర్లు ఇంటింటికి వెళ్ళి ఎంతమంది ఓటర్లు ఉన్నారు..

ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి జయంతి ఉత్సవాలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలను ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 5వతేదీ వరకు వారం రోజుల పాటు ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఆర్ట్స్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పాలాభిషేకము, మొక్కలు నాటే కార్యక్రమం ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ సహకారంతో జరగనున్నాయి. అలాగే రెండవ రోజు డ్రాయింగ్ కాంపిటీషన్, మూడవ రోజు వ్యక్తిత్వపోటీలు, నాల్గవ రోజు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి గురించి ప్రత్యేక సంచిక విడుదల కార్యక్రమం, ఐదవ రోజు గురుపూజోత్సవం-2023 అనే కార్యక్రమం ద్వారా ఉమ్మడి అనంత జిల్లాలోని 50 మంది గురువులకు సన్మానాలు, ఆరవ రోజు ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమం వుంటుందన్నారు. గురువుల పట్ల అపార భక్తి గౌరవంతో పాటు సమాజంలో యువత గురుభక్తిని కలిగి వుండాలని వారు తెలియచేశారు.

అంతర్ కృషి చేయడం వల్ల నేలలో తేమ శాతం రక్షించుకోవచ్చు

- మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్

శింగనమల, ఆగస్టు 29 ప్రభాతవార్త

అంతర్ కృషి చేయడం వల్ల కలుపు నివారణతోపాటు నేలకు అచ్ఛాధన కల్పించడం ద్వారా నేలలో తేమశాతాన్ని రక్షించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి అన్వేష ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వర్షాధార పంటలైన వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, ఇతర పంటలు నీటి ఎద్దడికి గురైనందున పంటలు వాడు బట్టడం గమనించడమైందని, కావున రైతులు పొటాషియం నైట్రేట్ (13:00:45)5 గ్రాములు లేదా (19:19:19) 3 లేదా యూరియా 10 గ్రాముల చొప్పున ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. వర్షాధార పంటలైన కంది, ఆముదం పంటలు ఎక్కువ సార్లు అంతర్ కృషి చేయడం వల్ల నేలలో తేమశాతాన్ని రక్షించుకోవచ్చు. బెట్టను తట్టుకోవడానికి ఎక్కువ వత్తుగా ఉన్న మొక్కలను వత్తు తీయాలి, కలుపు మొక్కలను నివారించుకోవాలి. వర్షాధార పంటలలో అచ్ఛాదానం చేయడం వల్ల తేమశాతం రక్షించుకోవచ్చన్నారు.

ఏఓ అన్వేష్ కుమార్

ఘనంగా గిడుగు వెంకటరామమూర్తి జయంతి వేడుకలు

అనంతపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం ఘనంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడక లు జరిగాయి. గిడుగు చిత్రప టానికి పూలమాలలు వేసి జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వాడుక బాషాయ ఉద్యమ పీతామ హుడని అన్నారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక బాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహార ంలోని భాషలో ఉన్న అందాన్నీ, విలువను తెలియజెప్పిన మహానీ యుడని అన్నా రు. వ్యవహారిక భాషోద్య మానికి మూల పురుషుడు అన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, సిఐ విశ్వనాథ చౌదరి, ఆర్ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోకనాథ్ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

కలెక్టర్‌ను కలిసిన ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ గుజ్జల లక్ష్మణ్

అనంతపురం కల్చరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

నూతనంగా నియమితులైన ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ మెంబర్ గుజ్జల లక్ష్మణ్‌కుమార్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఎం. గౌతమిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజనం నథకం, అంగన్‌వాడీ సెంటర్లలో నాణ్యమైన భోజనం సక్రమంగా అందించేలా పర్యవేక్షణ చేపడుతామని, కల్తీ ఆహార నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా నూతనంగా నియమితులైన గుజ్జల లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పోలా వీరా, నల్లబోతుల గోపాల్, కార్తిక్, రాముడు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న గుజ్జల లక్ష్మణ్ తదితరులు

సిపిఐ బస్సు యాత్రను విజయవంతం చేయండి

- బస్సు యాత్ర పోస్టర్లు విడుదల

రాప్తాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను సమన్వ యంతో విజయవంతం చేద్దాము ని సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సాకే నాగరాజు, రాప్తా డు మండల కార్యదర్శి ఆర్.ంవీంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడులో విశాఖ నుంచి తిరుపతి వరకు చేపట్టిన సిపిఐ బస్సు యాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యం లోనిర్వహిస్తుండగా సెప్టెంబర్ 4వ తేదిన సాయంత్రం నాలుగు గంటలకు అనంతపురంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరుగుతుందన్నారు. అదే విధంగా రాప్తాడు సిపిఐ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ఉంటుందని, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై బస్సు యాత్రను జయప్రదం చేద్దామన్నారు. కార్యక్రమంలో రాప్తాడు మండల సహాయ కార్యదర్శిచలపతి, మహ్మద్ రఫి, సంజీవులు, పెద్దిరాజు, నారాయణస్వామి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న సిపిఐ నేతలు

విద్యుత్ చార్జీలు తగ్గించాలి - సిపిఎం నేతలు

రాప్తాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త

.పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని ప్రజలపై మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గింపునకు ప్రజలు ఆందోళనకు సిద్ధపడాలని సిపిఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు వివిధ రూపాలలో ఆందోళనకు సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందని ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు. అదే విధంగా స్మార్ట్ మీటర్లు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెంపును నిరిసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను సమస్యల నుంచి పక్కదారి పట్టించడానికి విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1న సచివాలయాలకు అర్జీల సేకరణ, సెప్టెంబర్ 4న మండలాల వద్ద ధర్నాలు డిమాండ్లు, పెరిగిన ధరలు తగ్గించాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న సిపిఐ నేతలు

విజిలెన్స్ కమిటి మెంబర్ ను కలసిన పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్

బుక్కరాయసముద్రం, ఆగష్టు 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విజిలెన్స్(ఆహార సలహా) కమిటీ మెం బర్ గా నియమితులైన బుక్కరాయసముద్రం జడ్పిటీసి నీలం భాస్కర్ చాంబర్ నందు మంగళ వారం 14వ బెటాలియన్ పోలీస్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పెద్దయ్య పుష్పగుచ్చమును అందజ

04ATP29_04ATP29.qxd 29-08-2023 PM 10:54 Page 1

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరాజిల్లుతున్నాయి - ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మహిళా రైతులతో ప్రభుత్వ పనితీరుపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 29, ప్రభాతవార్త : జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఓడీచెరువు సచివాలయం-1 పరిధిలోని మెయిన్‌రోడ్డు, కొత్తమసీదు, బీసి కాలనీ, ఎయిర్‌టెల్ టవర్, హెచ్‌గ్యాస్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో మంగళవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించారు. నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల కరదీపిక అందించి ఏమేరకు లబ్ధి చూకురిందో ప్రజలకు వివరించారు. ప్రజల నుండి వచ్చిన సమ్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమార్గం చూపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం పీఠంలో కూర్చోబెట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా జగనన్న పాలనలో కనివిని ఎరుగని రీతిలో, కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఏ గడపను సందర్శించినా జగనన్న సంక్షేమ పథకాలు విరాజిల్లుతున్నాయన్నారు. ప్రజలు చూపుతున్న ఆదర అభిమానాలు చూస్తుంటే జగనన్న పాలన పట్ల ప్రజల్లో అపార విశ్వాసం వ్యక్తం అవుతోందన్నారు. జగనన్న ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే వైసిపిని విజయతీరాలు చేరుస్తాయన్నారు. ముందుగా పట్టణ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యం లో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి పూలమాలలు వేసి, బాణాసంచాపే ల్చుతూ, మంగళహారతులతో అపూర్వస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వరలక్ష్మి, తహశీల్దార్ రామనా థరెడ్డి, సర్పంచ్ ముద్దలపల్లి గోవిందు, ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సి మండల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, వ్యవ సాయ సలహాదారు లక్ష్మిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు తుమ్మల షామీర్‌బాష, జిల్లా వక్ఫ్‌బోర్డ సభ్యులు జౌళి బాబా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబ్‌జాన్, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, మలక ఆశ్వర్థరెడ్డి, మలక భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు, కనేక ంటి చెన్నారెడ్డి, వెంకటనారాయణ, నిషార్ అహమ్మద్, వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ నారాయణ, జమ్మలమడుగు జానీ బాషతోపాటు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు లేని గ్రామమే ఉండకూడదు.. అదే వైకాపా లక్ష్యం

- జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

జడ్పి చైర్‌పర్సన్, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిలకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న వైకాపా నాయకులు

రోడ్డునిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జడ్పి చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త

రోడ్డు లేని గ్రామమే ఉండకూడదని అదే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిలు తెలిపారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని వరిగిరెడ్డిపల్లి పల్లి జడ్పి నిధులతో చేపట్టిన సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అది.కారం చేపట్టిన తర్వాత ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని, అందులో భాగంగా ముత్యాల చెరువు గ్రామ పంచాయితీ పరిధిలో రూ.20 లక్షల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజ కవర్గ వ్యాప్తంగా దాదాపు 135 పల్లెలకు అప్రోచ్‌రోడ్లు నిర్మించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 14 సంవత్సరాల్లో దోచుకోవడం, దాచుకోవడం తప్పా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట లేదని విమర్శించారు. వైకాపా సర్కారు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ మరో వైపు అభి.వృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ వెరిఫికేషన్ సమాచారం ఇవ్వనపుడు మమ్మల్నెందుకు పిలుస్తారు..?!

- రాజకీయ పార్టీల సమావేశంలో అధికారులను ప్రశ్నించిన వివిధ పార్టీలు - కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 5,356 ఓట్ల రీ వెరిఫికేషన్ - డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి గణప శంకరయ్య

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్, ఎలక్టోరోల్ అధికారి జి.శంకరయ్య

బీఎల్‌ఓలపై పిర్యాదు చేస్తున్న వైసీపీ ప్రతినిధి యం.బసవరాజు

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త

నియోజవకవర్గంలో ఓటర్ల రీ వెరిఫికేషన్ గూర్చి కనీస సమాచారం కూడా ఇవ్వనపుడు తమను సమావేశాలకు ఎందుకు పిలుస్తారని సమావేశాలు కూడా అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ ప్రతినిధులతోనే జరుపుకుంటే సరిపోతుందని సీపీఎం పార్టీ ప్రతినిధులు ఎ.రంగారెడ్డి, ఎన్.మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ ప్రతిని ధులు సోనియా శీనా, అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు, సుధాకర్, సీపీఐ పార్టీ ప్రతినిధులు చెన్నరాయుడు, తలారి మల్లి, జనసేన నాయకుడు చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ -2024, పోలింగ్ బూత్‌ల తనిఖీలపై మంగళవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి గణప శంకరయ్య అధ్యక్షతన నియోజ కవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈఆర్‌ఓ గణప శంకరయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో 06-01-2022 నుండి 31-03-2023 వరకు 5,345 రిపీటెడ్ (డబుల్ ఓట్స్), 11 షిఫ్ట్ ఓట్లతోపాటు 01-04-2023 నుండి 09-8-2023 వరకు తొలగించిన 239 ఓట్లపై విచారణ జరుపాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఆదేశాలు వచ్చాయని దీంతో సోమవారం నుండి విచారణ ప్రారంభించామని ప్రకటించారు. దీంతో తీవ్రంగా స్పందించిన సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ, జనసేన పార్టీల ప్రతినిధులు రీ వెరిఫికేషన్ గూర్చి తమకు ఎందుకు ముందుగా సమాచారం ఇవ్వలేదని, ఏ ఓట్ల రీ వెరిఫికేషన్ జరుగుతోందో వాటి వివరాలు అందించాలని కోరారు. రీ వెరిఫికేషన్‌కు సంబంధించి ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీలకు సమాచారం ఇవ్వడం జరిగిందని వారు బీఎల్‌ఎలను కూడా నియమించుకున్నారని ఈఆర్‌ఓ చెప్పగా రాజకీయ పార్టీ సమావేశాలు కూడా ఆ రెండు పార్టీలతోనే పెట్టుకోండని మమల్ని ఎందుకు పిలుస్తారంటూ వారు మండిపడ్డారు. గతనెల 21 నుండి ఈ నెల 25 వరకు జరిగిన ఓటర్ల ఇంటింటి సర్వే ద్వారా ఫారమ్-6 దరఖాస్తులు 1,765, ఫారమ్-7 దరఖాస్తులు 1,126, ఫారమ్-8 దరఖాస్తులు 3,029 వచ్చాయని వాటిపై విచారణ కొనసాగుతుందని ఈఆర్‌ఓ ప్రకటించారు. కమలపాడు, పాల్తూరు గ్రామాల్లో వీఆర్‌ఓలు టీడీపీ నాయకుల ఇళ్లలో కూర్చొని విచారణ జరుపుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ ప్రతినిధి యం.బసవరాజు ఫోటోలను మొబైల్ ఫోన్‌లో ఈఆర్‌ఓకు చూపించారు. సీపీఎం ప్రతినిధి ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ ఒక్కొక్క గ్రామంలో 15 నుంచి 20 వరకు చనిపోయిన ఓటర్లు ఉన్నారని వారిని జాబితాల నుండి తొలగించాలన్నారు. ఓటరుకు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేస్తే దొంగ ఓట్లను గుర్తించడం సులభతరమవుతుందని అన్ని పార్టీలు కోరగా ఈఆర్‌ఓ మాట్లాడుతూ ఆధార్ అనుసంధానంపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చిందని వివరించారు. రీ వెరిఫికేషన్, ఫారమ్-6,7,8లపై విచారణ పారదర్శకంగా జరుగాలని తమకు జాబితాలు అందించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం విశేషం. ఈ సమావేశంలో ఏఈఆర్‌ఓలు హరిప్రసాద్, ఈరమ్మ, ఓబులేసు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ వంశీ, వజ్రకరూరు సీనియర్ అసిస్టెంట్ పోతన్న, వైసీపీ ప్రతినిధులు యం.నరసింహులు, ఏ.సి. ఎర్రిస్వామి, టీడీపీ ప్రతినిధులు ఎన్.విజయభ్కార్, నూతేటి వెంకటేష్, పి.రాజేష్, బీజేపీ నాయకుడు యం.హరిప్రసాద్ చౌదరి, బీఎస్పీ యం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం - గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాల గుండ్ల

అంగన్ వాడి కేంద్రానికి రిబ్బన్ కటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోరంట్ల,ఆగస్టు 29,ప్రభాతవార్త: పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా 90 శాతం అమలు చూశారని ఎమ్మెల్యే శంకర నారాయ ణ పేర్కొన్నారు.మంగళవారం రెడ్డిచెరువు పల్లి పంచాయతీ తమ్మ నాయినిపల్లి,కాలేకుంటపల్లి,గుత్తి వారిపల్లి గ్రామాలలో సర్పంచ్ ఘట్టం వినోద్ కుమార్, ఎంపిటిసి లక్ష్మినారా యణరెడ్డి,భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర నారాయణ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మన జగనన్న రాష్ట్ర అభివృద్ధి ఒకవైపు,ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజల కళ్లల్లో జగనన్న సురక్షతతో జగనన్న ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీని ప్రజలే భూస్థాపితం చేయడం ఖాయమని ఎమ్మెల్యే తెలిపారు.గుత్తివారి పల్లిలో ప్రజలకు 40 మందికి ఇళ్ల పట్టాలను పంపిణి చేశారు.ఏడు లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్ వాడి శిలపాలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంబించారు.తక్కువ వ్యయంతో అంగన్ వాడి కేంద్రా న్ని నిర్మించిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి,ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా,సర్పంచ్‌లు అశ్వర్థ్ రెడ్డి,జడ్పి కో అప్షన్ మెంబర్ డాక్టర్ భాషా, కన్వీనర్ లక్ష్మినరసప్ప,పాటూరి లక్ష్మిరెడ్డి,సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి,హరనాథరెడ్డి,సూపర్ వైజర్ రజితమ్మ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 31న చెన్నేకొత్తపల్లిలో యువగళం సంఘీభావ పాదయాత్ర

- పార్టీశ్రేణులు, ప్రజలు పాల్గొనాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులకు చేరుకుంటున్న నేపథ్యంలోసంఘీభావ పాదయాత్ర ఈ నెల 31న చెన్నేకొత్తపల్లిలో సంఘీభావ పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీత తెలియజేశారు. ఈ పాదయాత్ర 31వ తేది చెన్నేకొత్తపల్లి పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర ప్రారంభమై ఎస్సీ కాలనీలోని లక్ష్మినరసింహస్వామి దేవస్థానం, రామాలయం, కొల్లాపురమ్మ దేవా లయం నుంచి శివాలయం వరకు పాదయాత్ర చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకే యాత్ర ప్రారంభం అవుతుందని వివరించారు. ఈ యాత్రకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ.. లోకేష్ యువగళ: పాదయాత్ర చేట్టిన నాటి నుంచి అనేక అడ్డంకులు సృష్టించారని, అయినప్పటికీ ఆయన ఎక్కడా వెనక్కు తగ్గకుండా 200 రోజులు పూర్తి చేసుకుంటున్నారని వివరించారు. లోకేష్ పాదయాత్రతో పార్టీలో కొత్త ఉత్సాహం వస్తోందన్నారు. ఆయన పాదయాత్రకు సంఘీభావంగా తమవంతు ఈ యాత్రలు చేస్తున్నట్లు తెలిపారు.

వందపడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆసుపత్రిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న వందపడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణం పనులను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా పుట్లూరురోడ్డులోని ఆర్డీటి కాలనీలో వున్న టిడ్కో గృహాలను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటితో ముగిసిన ఆర్డిటి కేంద్ర స్థాయి గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ మీట్

- క్రీడల్లో పాల్గొన్న 38 ప్రాంతాల నుంచి 350 మంది బాలికలు

- రీజియన్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న కళ్యాణదుర్గం

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం క్రీడా గ్రామంలో ఆగస్టు 27న ప్రారంభమైన గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ పోటీలు నేటితో(మంగళవారం) ముగిశాయి. రూరల్ డెవలప్‌మెంట్ (ఆర్‌డిటి) వారి అభివృద్ధి కోసం క్రీడలు సెక్టార్ ద్వారా నిర్వహించిన ఈ పోటీలలో 38 ప్రాంతాల నుంచి 350 మంది బాలికలు 6 విభాగాల్లో పోటీపడ్డారు. 100మీ, 200 మీ, 400 మీ రన్నింగ్, 4:100 మీ రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లలో పోటీలతోపాటు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించే నాన్ రెసిడెన్షియల్ క్యాంపులకు 30 మంది అత్యుత్తమ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆరేళ్ల విరామం తర్వాత తిరిగి ప్రారంభమైన గ్రామీణ బాలికల అథ్లెటిక్స్‌మీట్‌లో 38 ప్రాంతాల్లోని 490 పాఠశాలల నుంచి 3600 మంది విద్యార్థులు ఏరియా స్థాయి పోటీల్లో పాల్గొనగా, విజేతలు కేంద్ర స్థాయికి ఎంపికయ్యారు. ఆర్డిటి స్కూల్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలతో కేంద్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్ ముగిసింది. క్రీడలతోపాటు, ఆర్డిటి మహిళా విభాగం అండ్ బత్తలపల్లి ఆసుపత్రి బృందం సహాయంతో క్రీడాకారులకు రుతుక్రమ ఆరోగ్య అవగాహన కల్పించారు. హీమోగ్లోబిన్ కోసం ఆరోగ్య పరీక్షలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ మీట్, గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాల బాలికలకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, క్రీడలపై ఆసక్తిని పెంపొందించడానికి ఒక వేదికను అందించడంతో పాటు క్రీడలలో బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ క్రీడాకారిణి, ప్రాజెక్ట్ ఫిట్ గర్ల్ వ్యవ స్థాపకురాలు, ఆయేషా బిల్లిమోరియా, ఆర్డిటి మహిళా సాధికారత సెక్టార్ డైరెక్టర్, విశాల ఫెర్రర్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నేను ఇక్కడ ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. పిల్లలు, మహిళలు క్రీడల్లో ప్రో త్సా హం పొందడం చూడడం కంటే నాకు సంతోషం కలగిచేది ఏదీ లేద న్నారు. ఆర్డిటి ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఈ అమ్మాయిలు ఎక్కువగా ఆడినప్పుడు వారి వారి నిజ మైన సామర్థ్యం తెలుసుకుంటారు. క్రీడ అనేది వ్యక్తిత్వాలను నిర్మించడం, స్వేచ్ఛను పొందడం అని పోటీల గురించి మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ ఫిట్ గర్ల్ వ్యవసాపకురాలు ఆయేషా బిల్లి మోరియా అన్నారు. ఈ కార్యక్రమం గురించి ఆర్డిటి మహిళా సాధికారత సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలకు క్రరీడ లలో ప్రవేశం, అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించడానికి గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నా మన్నారు. బాలికల చురుకైన భాగస్వామ్యాన్ని చూశామన్నారు. వారు భవిష్యత్తులో నాన్ రెసిడెన్షియల్ కా ్యంపు లలో క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చే యడం, క్రీడలలో రాణించడాన్ని చూడాలని మేము ఎదురు చూస్తున్నావ ఎన్నారు.

కేంద్ర స్థాయి పోటీ ఫలితాలు : ఇందులో మొత్తం 6 విభాగాల్లో పోటీలు జరిగాయి. మొత్తం ఛాంపియన్ షిప్ విజేతలు (ప్రాంత జట్లు) కళ్యాణ దుర్గం రీజియన్ ఒక స్వర్ణపతకం, 2 రజతాలు, 2 కాంస్య పతకాలు, ఆధోని రీజియన్‌లో 2 స్వర్ణ పతకాలు, ఒక రజత పథకం, ఉరవకొండ రీజియన్‌కు 2 స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకంలు లభించాయి. 100 మీటర్ల పరుగు లో.. జడ్పిహెచ్ఎస్ బ్రహ్మసముద్రం నుంచి జి.శకుంతల స్వర్ణం దక్కి ంచుకుంది. కందుకూరు జడ్పిహెచ్ఎస్‌కు చెందిన భావన రజతం సాధిం చింది. కెజిబివి లింగాల నుంచి ఎన్.శిరీష కాంస్యం సాధించింది. 200 మీటర్ల పరుగులో.. ఎంజేపి గోనబావి నుంచి జి.యశశ్వెని స్వర్ణం దక్కి ంచుకుంది. జడ్పిహెచ్ఎస్ చిన ్నంపల్లికి చెందిన జి.స్రవంతి రజతం సాధిం చింది. కెజిబివి తాడిపత్రికి చెందిన ఆర్.జయశాలిని కాంస్యం సాధించింది. 400 మీటర్ల పరుగులో.. కెజిబివి శింగనమల నుంచి సి.ఉదయశ్రీ స్వర్ణం సాధించింది. జడ్పిహెచ్ఎస్ తగరకుంటకు చెందిన పి.బ్రాహ్మణి రజతం సాధించింది. జడ్పిహెచ్ఎస్ బ్రహ్మసముద్రం నుంచి జి.శివలింగమ్మ కాంస్యం సాధించింది. 4:100 మీటర్ల రిలేలో.. గోనబావి, ఎంజేపి స్కూల్‌కు చెందిన జి.శ్వేతాబిందు, ఎస్.శృతి, సి.సువర్ణ, పి.రూపా స్వర్ణం సాధించారు. ఏపి మోడల్ స్కూల్‌కు చెందిన కె.ఉషా, బి.శైలజ, లక్ష్మి, వై.స్వాతి రజతం సాధించారు. పూటకలమర్రి కెజిబివి పరిగి నుంచి టి.శిరీష, కె.సవిత, ఆర్.లాస్యప్రియ, ఆర్.మానస కాంస్యం సాధించారు. షాట్‌పుట్‌లో.. కెజిబివి కి చెందిన బి.ప్రవీణ స్వర్ణం దక్కించుకుంది. జడ్పిహెచ్ఎస్ ఆత్మకూరుకు చెందిన వి.సరస్వతి రజతం సాధించింది. జడ్పిహెచ్ఎస్ గడేకల్‌కు చెందిన కావ్య కాంస్యం సాధించింది. లాంగ్ జంప్ లో.. జడ్పిహెచ్ఎస్ తుగ్గలి నుంచి జి.మానస స్వర్ణం సాధించింది. కెజిబివి పరిగికి చెందిన ఆర్.మానస రజతం సాధించింది. జడ్పిహెచ్ఎస్ బ్రహ్మసముద్రం నుంచి జి.శకుంతల కాంస్యం సాధించింది. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు గురించి.. 1969 నుంచి, పిల్లలు, మహిళలు, వైకల్యం గల వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో భారతదేశ గ్రామీణ కమ్యునిటీ (సమూహాల)జీవన నాణ్యత మెరుగుదల కోసం పని చేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు (ఆర్డిటి) నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు, ఆసుపత్రులు, గృహ నిర్మాణం, వసతుల కల్పన, మరింత ఆరోగ్యకరమైన పర్యావరణం, వీటన్నింటితో కూడిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డిటి అమలు చేస్తోంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభకు సానబెడుతున్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3700లకుపైగా గ్రామాల్లో ఆర్డిటి పని చేస్తోంది. అవసరమైతే, మరిన్ని వివరాల, ఇంటర్వ్యూల, దృశ్య శ్రవణ సామాగ్రి కోసం లేదా సందేహ నివృత్తి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు కమ్యునికేషన్స్ మేనేజర్ ఎర్నెస్ట్ అభిషేక్ 9487904247లో సంప్రదించాలని తెలియజేశారు.

కామాంధుడికి జీవిత ఖైదు... రూ.5 వేల జరిమాన...

-శిక్ష ఖరారు చేసిన ఫోక్సోకోర్టు జడ్జి - చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు - ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త

కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కామాంధుడై కాటు వేసిన కేసు రుజువు కావడంతో ఆ కసాయి తండ్రికి జీవితకాలం పాటు జైలు శిక్షతో పాటు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానను విధిస్తూ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రాజ్యలక్ష్మి మంగళవారం సంచలన తీర్పు వెలువరించారు. వివరాల ప్రకారం కదిరి పట్టణ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని పట్ల తన తండ్రి తలపుల బాబ్జాన్ ఆమె తల్లి ఇంటిలో లేని సమయంలో లైంగింకంగా వేధిస్తూ అత్యాచారానికి పాల్పడేవాడని, ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించే వాడని, చివరకు బాలిక ఆరోగ్యం క్షీణించి పాఠశాలకు వెళ్ళిన సమయంలో వాంతులు, కళ్ళు తిరగడం గమనించిన డ్రిల్ టీచర్ ఇతర టీచర్ల సహాయంతో పరీక్షించగా, సదరు మైనర్ బాలిక గర్భవతిగా నిర్ధారించడం జరిగిందని, దీంతో విషయం బయటపడి నిందితుడు తలుపుల బాబ్జాన్‌పై 2018, నవంబర్ 26వ తేదిన కదిరి పోలీస్ స్టేషన్‌లో బాధిత బాలిక ఫిర్యాదు మేరకు సెక్షన్ 376(ఎఫ్), 342.506 ఐపిసి, సెక్షన్ 5(జె)(2)(ఎన్) మరియు 6 ఆఫ్ పిఓసిఎస్ఓ యాక్ట్ మేరకు కేసు నమోదు చేసి అప్పటి నుండి డిఎస్‌పి శ్రీలక్ష్మి కేసు దర్యాప్తు చేసి నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు. కొర్టు విచారణలో భాగంగా ప్రత్యేక ప్రాసిక్యూటర్ కసనూరు విద్యావతి బాధితురాలి పక్షాన 13 మంది సాక్షులను విచారించి ఇరువురి వాదనలు విన్న తరువాత ముద్దాయికి శిక్ష విధించడంతో పాటు బాధితురాలికి రూ.4 లక్షల పరిహారం చెల్లించాల్సిందిగా ప్రభుత్వంకు సిఫార్సు చేస్తూ న్యాయమూర్తి సంచాలన తీర్పు వెలువరించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడు తూ, నేరానికి పాల్పడిన వారు ఎంతటివారైనా సరే చట్టం ముందు నిలబెట్టి వారికి చట్టం ద్వారా శిక్షపడేలా చేయడమే పోలీసుల అం తిమ లక్ష్యమన్నారు. అందులో భాగంగా ఎస్ ఐ నుండి ఎస్‌పి వారకు ప్రతి ఒక్కరూ ప్రియా రిటీ కేసుల్లో ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తూ ఆయా కేసులలో ముద్దాయిలను కేసుల నుండి బయట పడకుండా చట్టం ద్వారా శిక్షపడేలా వ్యవహరిస్తున్నాయని తెలియజేశారు.

క్రీడల్లో ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి